PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

బుధవారం 08-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 214 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## కాంగ్రెస్ ఎప్పటినుంచో పాక్ పాట పాడుతోంది: మోదీ



కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌తో సంబంధాలు నెరుపుతున్నట్టు దేశ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో జరిగిన ఎలక్షన్ ర్యాలీలో పాల్గొన్న మోదీ దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తోన్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. "సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాక్ పాటే పాడింది. ఈ సంబంధం ఇప్పటిది కాదు.. ఎప్పటి నుంచో సాగుతోంది. ఇది జాతీయ భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తోంది" అని మోదీ పేర్కొన్నారు. పేజి 2లో ▶

- జాతీయ భద్రత: దేశ భద్రత విషయంలో ప్రతిపక్షాల తీరు వల్ల గతంలో భారత్ భారీ మూల్యం చెల్లించుకుందని ఆయన పేర్కొన్నారు.
- సుదీర్ఘ సంబంధం: కాంగ్రెస్ పాక్ అనుకూల ధోరణి ఇప్పటిది కాదని, అది జాతీయ భద్రతను దెబ్బతీస్తోందని విమర్శించారు.
- ప్రెస్ కాన్ఫరెన్స్‌లు: కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ నిర్వహించిన ప్రెస్ మీట్‌ల సమాచారం పాక్ సోషల్ మీడియా నుంచి సేకరించినట్లు ఆయన ఆరోపించారు.
- ఎన్నికలపై ప్రభావం: అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు పాకిస్థాన్ ఛానళ్లు 11 టాక్ షోలను నిర్వహించాయని, ప్రతి షో చివరలో కాంగ్రెస్ గెలవాలని కోరుకున్నారని ఆయన పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్ సరిహద్దు జలాల్లోకి మొసళ్లు.. పాములు :



2లో..

# ఆంక్షలు ఎత్తివేయగానే..

## జిల్లాల హద్దుల్లో మార్పు: సీఎం రేవంత్‌రెడ్డి

- కేంద్రం ఆంక్షలు: 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు ఆయన తెలిపారు.
- భవిష్యత్ ప్రణాళిక: కేంద్రం విధించిన ఈ ఆంక్షలు ఎత్తివేయగానే, ప్రజల కోరిక మేరకు రాష్ట్రంలో జిల్లాల హద్దుల మార్పు ప్రక్రియను చేపడతామని హామీ ఇచ్చారు.
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు: గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కనపెట్టి జిల్లాకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టిని నిర్మించి గోదావరి నీటిని అందిస్తుందని చెప్పారు.



ఆదిలాబాద్: గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.

" ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. పేజి 2లో ▶

# ప్రజల సంక్షేమం తప్ప..

## వ్యక్తిగత ప్రయోజనాలు లేవు: భట్టి విక్రమార్క



- రుణమాఫీ: ఒకే విడతలో రూ. 22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు.
- ఇందిరమ్మ ఇళ్లు: ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున, మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

2 లో

## పండ్ల మార్కెట్ భూముల మీద రేవంత్‌రెడ్డి కన్ను:



సీఎంపై ఆరోపణ: కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కన్ను పడిందని, ఎక్కడ ఖరీదైన భూములున్నా వాటిని అమ్మేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు.

2 లో

## పాతబస్తీలో ఒక రూల్.. ఇతర ప్రాంతాల్లో మరొకటా?:



2 లో

## బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ఊపిరితిత్తులు.. గ్రీన్‌ఛానెల్ ఏర్పాటు



2 లో

హైదరాబాద్: ఓ వ్యక్తికి అత్యవసరంగా అమర్చేందుకు వైద్య బృందం బెంగళూరు నుంచి సికింద్రాబాద్‌కు ఊపిరితిత్తులు తీసుకొస్తున్నారు.

# బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

## మాజీ ఐపిఎస్ డిటి నాయక్‌తో కవిత భేటీ



ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. పేజి 2లో ▶

# 'సిమ్ స్వాపింగ్'తో జాగ్రత్త..

## ఈ మోసాల్ని గుర్తించడం ఎలా?



2 లో

## వివాహేతర సంబంధం.. భార్యను హత్య చేసిన భర్త

వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందన్న ఆగ్రహంతో భార్యను భర్త హత్య చేశాడు.

2 లో



# సంపాదకీయం

ఎవరికీ సబార్డినేట్‌ని కాదు
ూదీచీ ,ౢాబఎశ్రీఅంధ్ర ఙఖ్వ - ఝితీ 08 , 2026 । 01:56ూవీ

పశ్చాత్తాపం--ప్రాయశ్చిత్తం... ఈ రెండూ మనుషులకు ఎప్పుడో ఒకప్పుడు అనుభవంలోకి వస్తాయి. మనిషన్నాక ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక తప్పు చేయకుండా ఉండడు. అయితే, తప్పు చేస్తున్నామని గుర్తించి...

ఎవరికీ సబార్డినేట్‌ని కాదు

పశ్చాత్తాపం--ప్రాయశ్చిత్తం... ఈ రెండూ మనుషులకు ఎప్పుడో ఒకప్పుడు అనుభవంలోకి వస్తాయి. మనిషన్నాక ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక తప్పు చేయకుండా ఉండడు. అయితే, తప్పు చేస్తున్నామని గుర్తించి అటువంటి తప్పులను మళ్లీ చేయకుండా... పశ్చాత్తాపం చెంది ప్రాయశ్చిత్తం చేసుకొనే వాళ్లు మనీషిగా నిలుస్తారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఇద్దరు రష్యన్ మహిళలతో గతంలో అక్రమ సంబంధం నెరిపారు. ఇందుకు ఆయన తర్వాత పశ్చాత్తాపం చెందారు. తన సంపదలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు కూడా! మన దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో తప్పులు చేసిన, చేస్తున్న రాజకీయ నాయకులు ఇందుకు భిన్నంగా బుకాయిస్తున్నారు. చేసిన తప్పు ఒప్పుకొని చెంపలేసుకోకుండా రాజకీయ ఎత్తుగడలతో రచ్చ సృష్టిస్తున్నారు. తిరుమలలో లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడటంతో ప్రారంభమైన తప్పులు ఎన్నెన్నో మలుపులు తిరుగుతున్నాయి. ఈ క్రమంలో లడ్డూనే కాదు-- మతాన్ని కూడా కల్తీ చేస్తున్నారు. తిరుమల లడ్డూకు కల్తీ నెయ్యి వాడటం సత్యం. ఈ తప్పునకు నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యక్షంగా కారకుడు కాకపోవచ్చు. అయితే తన హయాంలో ఆ దేవదేవుడికి అపచారం జరిగినందుకు పశ్చాత్తాపం చెంది, సారీ చెప్పి ఉంటే వివాదం అంతటితో ముగిసేది. జగన్ అండ్ కో అలా చేయకుండా ఎదురుదాడికి దిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థనూ వివాదంలోకి లాగింది. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన సంస్థలలో ఒకటైన ఇందాపూర్ డెయిరీలో హెరిటేజ్ కూడా నెయ్యి ఉత్పత్తి చేసిందని ఆరోపించారు. దీంతో హెరిటేజ్ సంస్థ షేర్ల ధర క్షీణించిందని సంబరపడుతున్నారు. హెరిటేజ్ సంస్థ ప్రైవేట్ కంపెనీ. కాకపోతే అది పబ్లిక్ లిమిటెడ్. షేర్ల ధరలు క్షీణిస్తే ఆ కంపెనీ ప్రమోటర్లకంటే ఆ కంపెనీ షేర్లు కొనుగోలు చేసిన మదుపరులే ఎక్కువగా నష్టపోతారు. ఈ మాత్రం ఇంగితం కూడా లేకుండా హెరిటేజ్‌పై దాడిని ఉధృతం చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడటానికీ హెరిటేజ్‌కూ ఏమి సంబంధం? కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకున్నందుకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి ఒక ప్రైవేట్ కంపెనీపై దాడిని కేంద్రీకరించి పైశాచిక ఆనందం పొందారు. ఈ వ్యవహారంపై శాసన మండలిలో కూడా రచ్చ జరిగింది. ఈ సందర్భంగా మతం తెర మీదకు వచ్చింది. కల్తీ నెయ్యి వ్యవహారం కారణంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నందున వారంతా జగన్‌రెడ్డికి వ్యతిరేకమవుతారన్న భావన వైసీపీ నాయకుల్లో ఏర్పడినట్టుగా ఉంది. అంతే, కొత్తగా మతం పుచ్చుకున్నవాడికి నామాలు ఎక్కువ అన్నట్టుగా జగన్‌రెడ్డితో సహా ఆ పార్టీ నాయకులు హిందూ మతంపై అంతకు ముందులేని ప్రేమ కనబరచటం మొదలుపెట్టారు. కడపలో పునరుద్ధరించిన దేవాలయాలలో జగన్‌రెడ్డి ప్రత్యేకంగా పూజలు చేయడం చూశాం. 2019 ఎన్నికలకు ముందు కూడా స్వరూపానంద స్వామి చొరవతో జగన్‌రెడ్డి గంగా నదిలో స్నానం ఆచరించారు.

నాలుగు తరాలుగా..

జగన్‌రెడ్డి కుటుంబం నాలుగు తరాలుగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తోంది. ఇది జగన్‌రెడ్డి ముత్తాత వెంకటరెడ్డితో మొదలైంది. తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖరరెడ్డి, ఇప్పుడు జగన్‌రెడ్డి కూడా అదే మతాన్ని ఆచరిస్తున్నారు. మతం అనేది వ్యక్తిగత స్వేచ్ఛ. ఎవరైనా ఏ మతాన్నయినా స్వీకరించి ఆచరించవచ్చు. జగన్‌రెడ్డి క్రైస్తవ మతాన్ని ఆచరిస్తుంటే ఆక్షేపించవలసింది ఏమీ లేదు. అయితే, ఇప్పుడు ఇది రాజకీయంతో ముడిపడి ఉన్నందున హిందూ మతమన్నా తనకు గౌరవం అని చాటి చెప్పుకోవడానికి ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారు. క్రైస్తవుడయినందునే జగన్‌రెడ్డి తన హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడినా పట్టించుకోలేదని కూటమి నాయకులు ప్రచారం చేయడం మొదలెట్టారు. ఈ ప్రచారం వల్ల హిందువులు తనకు దూరమవుతారన్న భయంతో జగన్మోహన్‌రెడ్డి గుళ్లూ గోపురాలు తిరగడం మొదలెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో మత మార్పిడి చేసుకొని క్రైస్తవులైనవారు హిందూ దేవాలయాలకు వెళ్లరు. తీర్థప్రసాదాలు కూడా ముట్టరు. జగన్‌రెడ్డి రాజకీయాల్లో ఉన్నందున గుళ్లూ గోపురాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు ఆయన క్రైస్తవ మతాన్ని ఆచరిస్తారని చాలా మందికి తెలియదు. ఆ మేరకు ఆయన జాగ్రత్తలు తీసుకున్నారు. జగన్‌రెడ్డి మాత్రం ఆ జాగ్రత్తలు తీసుకోలేకపోయారు. తను ఊరూరా నిర్మించుకున్న ప్యాలెస్‌లపై శిలువ గుర్తు వేయించుకున్నారు. అంతే కాదు, క్రైస్తవ మతం పుచ్చుకున్న ఇతరులు ఆయనకు ఓటు బ్యాంకుగా మారారు. ఈ నేపథ్యంలో కల్తీ నెయ్యి అంశం తెరమీదకు రావడం, దీని ఆధారంగా జగన్‌రెడ్డిని హిందూ వ్యతిరేకిగా ముద్రవేయడానికి కూటమి నాయకులు ప్రయత్నించడం జరుగుతోంది. దీంతో ఉలిక్కిపడిన వైసీపీ నాయకులు ఈ ప్రచారానికి విరుగుడుగా జగన్‌రెడ్డిని దేవాలయాలకు తిప్పడం మొదలెట్టారు. హెరిటేజ్ సంస్థను వివాదంలోకి లాగారు. ఈ క్రమంలో మతాన్ని కూడా కల్తీ చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు శాసనమండలిలో మాట్లాడుతూ జగన్‌రెడ్డితో పాటు శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు కూడా క్రైస్తవులే అని అన్నారు. దీంతో ఉలిక్కిపడిన చైర్మన్ మోషేన్ రాజు 'నేను క్రైస్తవుడిని కాదు, హిందువునే' అని చైర్మన్ స్థానంలో కూర్చొని మరీ ప్రకటించుకున్నారు. వాస్తవానికి ఆయన క్రైస్తవాన్ని ఆచరిస్తారు. చర్చిలకు మాత్రమే వెళ్లి ప్రార్థనలు చేస్తారు. ఆయన దేవాలయాలకు వెళ్లి పూజలు చేసిన దాఖలాలు లేవు. 'ఏసు ప్రభువు మాత్రమే నిజమైన దేవుడు' అని ఆయన స్వయంగా చెప్పిన మాటలు ప్రచారంలోకి వచ్చాయి. క్రైస్తవ మతాన్ని ఆచరించడం నేరం కానప్పుడు మోషేన్ రాజు తాను హిందువునని ఎందుకు చెప్పుకొన్నట్టు? ఇందుకు కారణం లేకపోలేదు. దళితులు తాము క్రైస్తవులమని ప్రకటించుకుంటే రిజర్వేషన్ల కోటాలో బీసీలుగా పరిగణించబడతారు. దళిత కోటాను కోల్పోతారు. ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులుగా మారిన దళితులలో అత్యధికులు రికార్డుల ప్రకారం హిందువులుగానే కొనసాగుతున్నారు. మోషేన్ రాజు కూడా ఈ కారణంగానే తాను హిందువును అని సభా సాక్షిగా చెప్పుకొని ఉంటారు. మొత్తం మీద మతాన్ని కూడా కల్తీ చేశారు.

ఈ నేపథ్యంలోనే హిందువులు సంఘటితమైతే తమ రాజకీయ ప్రయోజనాలు దెబ్బతింటాయన్న భయంతో వైసీపీ నాయకులు ఇప్పుడు హిందూ జపం చేస్తున్నారు. కల్తీ నెయ్యి వ్యవహారం ఇప్పుడు కల్తీ మతం వరకూ వచ్చింది. కల్తీ నెయ్యి వ్యవహారం తెర మీదకు వచ్చినప్పుడే జరిగిన దానికి క్షమాపణలు చెప్పి ఉంటే వివాదం అంతటితో ముగిసి ఉండేది. అలా చేయకుండా ఎదురుదాడికి దిగడం వల్ల తమ మతాన్ని కూడా కప్పిపుచ్చుకోవాల్సిన పరిస్థితిని కొని తెచ్చుకున్నారు.

### గేట్స్‌ను విమర్శించే అర్హత ఉందా...

ఇంతకు ముందే చెప్పుకొన్నట్టుగా కల్తీ నెయ్యి వాడకానికి జగన్‌రెడ్డి ప్రత్యక్షంగా కారకుడు కాకపోయి ఉండొచ్చు. కాసులకోసం కక్కుర్తిపడిన ఎవరో ఆ పాతకానికి ఒడిగట్టారు. జరిగిన దానికి నైతిక బాధ్యత వహించి దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవలసిందిగా జగన్‌రెడ్డి కోరి ఉంటే హుందాగా ఉండేది. అలా చేయకపోగా మనసులో ఇష్టం లేకపోయినా గుళ్లూ గోపురాల చుట్టూ తిరగవలసి వస్తోంది. ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే మన రాజకీయ నాయకులకు దేవుడు, మతం కూడా రాజకీయాలకు ముడి సరుకుగా మారిపోయాయనిపిస్తోంది. రాజకీయ ప్రయోజనాల కోసం తాము విశ్వసించని మతాన్ని నమ్ముతున్నట్టు ప్రకటిస్తారు. ఇష్టం లేని దేవుడికి పూజలు చేస్తారు. మనసులో చిరాకుగా ఉన్నప్పటికీ నామాలు పెట్టుకుంటారు. గోటితో పోయేదాన్ని గొడ్డలి దాకా తెచ్చుకోవడం అంటే ఇదే. ఇప్పుడు చెప్పండి, బిల్‌గేట్స్‌ను నానా మాటలూ అన్నవారికి ఆయనను విమర్శించే నైతిక అర్హత ఉందా? కల్తీ నెయ్యి అంశం

## కాంగ్రెస్ ఎప్పటినుంచో పాక్ పాట పాడుతోంది: మోదీ

మొదటి పేజీ తరువాయి

**పాక్ 11 టాక్ షోలు**

"నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ దిల్లీలో, గువాహటిలో రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. అయితే ఆ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాక్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు గుర్తించాం. అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించింది. ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదు. ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెబుతూ ముగించారు. నిన్న జరిగిన కాన్ఫరెన్స్‌లో పాక్ జోక్యం స్పష్టంగా వెల్లడైంది" అని అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.

**తప్పుడు ఆరోపణలపై సీఎం భార్య కేసు**

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సతీమణి రిణికి భూయాన్ శర్మకు 3 దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచిపెట్టారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. "సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు కేసు నమోదు చేయొచ్చు. ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసేందుకే ఇలాంటి విమర్శలు చేశారు. దానికి శిక్ష అనుభవించక తప్పదు. నిన్న నా భార్య తనపై వచ్చిన ఆరోపణలపై కేసు పెట్టింది. పోలీసులు చట్టం ప్రకారం దీనిపై చర్యలు తీసుకుంటారనే భావిస్తున్నాను. అస్సాం పోలీసులు ఇంతకుముందే పాస్‌పోర్ట్‌ల విషయంలో దర్యాప్తు చేశారు. దుబాయి పాస్‌పోర్టు ఫేక్ అని తేలినట్టు దుబాయి అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. మిగతా దేశాల రిపోర్టులు మరో రెండ్రోజుల్లో రావొచ్చు" అని హిమంత బిశ్వ శర్మ వివరించారు.

## బంగ్లాదేశ్ సరిహద్దు జలాల్లోకి మొసళ్లు.. పాములు :

మొదటి పేజీ తరువాయి

సరిహద్దు వద్ద చొరబాటుదారులకు, నేర కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు బీఎస్‌ఎఫ్ సరికొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ సరిహద్దు లో కీలకమైన నదీ పరివాహక ప్రాంతాల్లోకి పాములు, మొసళ్లను వదలాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదన ఎంతవరకు సాధ్యమో పరిశీలించాలని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ తన ప్రాంతీయ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

ఈ ప్రతిపాదనల వెనక కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. "ఈ ఆలోచన ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. దీని అమలులో అనేక సవాళ్లు ఉన్నాయి. పాములు, మొసళ్లను తొలుత సేకరించాలి. నదీతీర ప్రాంత ప్రజలపై వాటి ప్రభావం ఎలా ఉంటుందనేది అధ్యయనం చేయాలి" అని సంబంధిత అధికారిని ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌తో భారత్‌కున్న సరిహద్దు వద్ద రక్షణపరంగా ప్రధాన బాధ్యత బీఎస్‌ఎఫ్‌దే. దేశ తూర్పు సరిహద్దు వెంబడి(బంగ్లాదేశ్ వైపు) స్మగ్లింగ్, చొరబాటు కార్యకలాపాలపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాటికి చెక్ పెట్టేందుకు పలు ఆలోచనలు చేస్తున్నప్పటికీ.. ఈ ప్రాంతానికి ఎప్పుడూ వరద ముప్పు పొంచి ఉంటుంది. దాంతో ఫెన్సింగ్ వేయడం క్లిష్టంగా మారింది. మరోవైపు అక్కడ జనసాంద్రతా అధికమే. ఫెన్సింగ్‌కు ప్రత్యామ్నాయంగా సరీసృపాలను ఉంచాలన్న ఆలోచన ఉన్నప్పటికీ.. సరిహద్దుకు ఇరువైపులా నివసించే ప్రజలకు అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వరదల సమయంలో అవి జనావాసాలకు కొట్టుకొచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఈ అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## 'సిమ్ స్వాపింగ్'తో జాగ్రత్త..

సైబర్ మోసాల పై ఎప్పటికప్పుడు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సైబర్ క్రైం అధికారులు.. తాజాగా పెరుగుతోన్న సిమ్ స్వాపింగ్ మోసాలపై అప్రమత్తం చేస్తున్నారు. ఈ మోసంలో సైబర్ కేటుగాళ్లు తాము చోరీ చేసిన వ్యక్తిగత సమాచారంతో బాధితుడి పేరుతో నకిలీ సిమ్ కార్డును అక్రమంగా పొంది బ్యాంకు ఖాతాలను లూటీ చేస్తున్నారని హెచ్చరించారు. సిమ్ యాక్టివేట్ అయిన తర్వాత ఓటీపీలు, బ్యాంక్ అలర్ట్‌లు, రహస్య సమాచారాన్ని పొంది దుర్వినియోగానికి పాల్పడతారని పేర్కొన్నారు. అందువల్ల ఈ తరహా మోసాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత, ఆర్థికపరమైన వివరాలను షేర్ చేసుకోవద్దని సూచిస్తున్నారు.

### ఈ మోసం ఎలా జరుగుతుంది?

పర్సనల్ డేటా చోరీ: సైబర్ నేరగాళ్లు ఫిషింగ్ కాల్స్, నకిలీ లింక్‌లు, డేటా లీక్‌లు, సోషల్ మీడియా ద్వారా వ్యక్తుల వివరాలను సేకరిస్తారు.

తాము నిజమైన యూజర్‌గా నటిస్తూ సంబంధిత మొబైల్ సేవా సంస్థలను సంప్రదించి సిమ్ రీప్లేస్‌మెంట్ కోసం అభ్యర్థిస్తారు.

సిమ్ డీయాక్టివేషన్: దీంతో బాధితుడి అసలు సిమ్ అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోతుంది.

డూప్లికేట్‌సిమ్ యాక్టివేషన్: ఇదే అదునుగా నేరస్థులు బాధితుడి నంబర్‌కు సంబంధించిన కొత్త సిమ్‌ని యాక్టివేట్ చేస్తాడు

బ్యాంకు ఖాతాల యాక్సెస్: వ్యక్తి కొత్త సిమ్‌కు వచ్చిన ఓటీపీలను ఉపయోగించి బ్యాంక్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేస్తారు. యూపీఐ/నెట్‌బ్యాంకింగ్ యాక్సెస్ పొంది డబ్బులు బదిలీ చేస్తారు.

హెచ్చరిక సంకేతాలివే..

అకస్మాత్తుగా మొబైల్ నెట్‌వర్క్ కోల్పోవడం

ఓటీపీలు లేదా బ్యాంకు అలర్ట్‌లు అందకపోవడం

అనధికారిక లావాదేవీలు

బ్యాంకు/ఈ-మెయిల్ ఖాతాలకు యాక్సెస్ పొందలేకపోవడం

ఏం చేయాలి?

సిగ్నల్ కోల్పోతే వెంటనే మీ టెలికాం ఆపరేటర్‌ని సంప్రదించండి.

ఓటీపీలు, పిన్ నంబర్లు, ఆధార్, బ్యాంకు వివరాలను ఎవరితోనూ షేర్ చేయొద్దు

బ్యాంక్/టెలికాం పేరుతో వచ్చే నకిలీ కాల్స్‌ను నమ్మకండి

ఆర్థిక లావాదేవీలకు ఎస్ఎంఎస్/ఈ-మెయిల్ అలర్ట్స్‌ను యాక్టివేట్ చేయండి

బలమైన పాస్‌వర్డ్స్ ఉపయోగించి రెండు-దశల ధ్రువీకరణ పెట్టుకోండి.

అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకండి. మీకు తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయొద్దు.

స్క్రీన్‌షాట్లు, ఎస్ఎంఎస్‌లు, లావాదేవీ వివరాలను సాక్ష్యాలుగా భద్రపరచండి.

ఇలాంటి మోసాల గురించి 1930 (నేషనల్ సైబర్ క్రైం హెల్ప్‌లైన్)కి కాల్ చేయండి. లేదా http://cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయండి. అలాగే, మీ బ్యాంకుకు సైతం వెంటనే సమాచారం ఇచ్చి ట్రాన్సాక్షన్లను నిలిపివేయాలని చెప్పండి.

## పాతబస్తీలో ఒక రూల్.. ఇతర ప్రాంతాల్లో మరొకటా?:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పశ్చిమబెంగాల్‌లో సీఎం మమతా బెనర్జీ పాలన వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. చొరబాటుదార్ల ఓట్లతో గెలవాలని ఆమె కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని బెంగాలీలతో బండి సంజయ్ సమావేశమయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో భాజపాకు ఓటు వేయాలని కోరారు."బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మమత రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. పాతబస్తీలోనూ బెంగాలీ కుటుంబాలు ఉండలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వేలాది మంది హైదరాబాద్ వచ్చారు. రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చి రెడ్ కార్పెట్ పరిచారు. పాతబస్తీలో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్లిన జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసులపై మజ్లిస్ ఎమ్మెల్సీ, నాయకులు అడ్డుకొని దౌర్జన్యం చేసినా చర్యలు తీసుకోలేదు. ఆ పార్టీతో సీఎం రేవంత్‌రెడ్డి అంటకాగుతున్నారు. హైడ్రా పేరుతో ఇళ్లు కూలుస్తుంటే.. అడ్డుకున్న భాజపా కార్యకర్తలపై, పేదలపై లాఠీ ఛార్జ్ చేసి కేసులు పెట్టారు. పాతబస్తీలో మాత్రం అక్రమ నిర్మాణాలు కూలుస్తున్న అధికారులపై దాడులు చేస్తున్నా కనీసం

## ఆంక్షలు ఎత్తివేయగానే.. జిల్లాల హద్దుల్లో మార్పు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. గతంలో సీఎం వస్తుంటే.. ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా.. అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నాం. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. బీఆర్ఎస్, భాజపా నేతలు మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు.

2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే.. ప్రజల ఆకాంక్షల మేరకు హద్దులు మారుస్తాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లను పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా? రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ప్రజల సంక్షేమం తప్ప..

### వ్యక్తిగత ప్రయోజనాలు లేవు: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్: అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు.

" పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవు" అని భట్టి విక్రమార్క అన్నారు.

## పండ్ల మార్కెట్ భూముల మీద రేవంత్‌రెడ్డి కన్ను:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి కన్ను పడిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఎక్కడ భూములున్నా వాటిని అమ్మేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వాలు రైతుల కోసమే పని చేయాలని.. దళారుల కోసం కాదన్నారు. గతంలో మార్కెట్‌కు భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకున్నామన్నారు. రూ.వెయ్యి కోట్లతో డీపీఆర్ తయారు చేశామని, 100 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌కు రూపకల్పన చేశామని చెప్పారు.

## బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాద పూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

## బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ఊపిరితిత్తులు.. గ్రీన్‌ఛానెల్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

బెంగళూరు నుంచి ఎయిర్‌లిఫ్ట్ చేసి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి ప్రత్యేక అంబులెన్స్‌లో తరలించనున్నారు. దీని కోసం హైదరాబాద్ సిటీపోలీసులు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, సకాలంలో అంబులెన్స్ చేరుకునేలా సహకరించాలని పోలీసులు కోరారు.

## వివాహేతర సంబంధం.. భార్యను హత్య చేసిన భర్త

మొదటి పేజీ తరువాయి

జహీరాబాద్: వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందన్న ఆగ్రహంతో భార్యను భర్త హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో చోటుచేసుకుంది. తన భార్య ప్రియుడితో కలిసి వెళ్లిపోయిందని.. భర్త జహీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మార్చి 30న పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఆమె జడ్చర్లలో ప్రియుడితో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆమెను తీసుకొచ్చేందుకు పోలీసులతో పాటు భర్త వెళ్లాడు. అనంతరం కారులో తీసుకొస్తుండగా.. సదాశివపేట మండలం నందికంది వద్ద భార్యను గొంతు కోసి హత్య చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



మేకార్తి దినపత్రిక

**జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఆహ్వానించిన ఉత్సవ కమిటీ.**

# ఖాళీగా ఉన్న సిఏ పోస్టును వెంటనే భర్తీ చేయాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ డిమాండ్**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 7 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ.... నర్మల గ్రామానికి సంబంధించి మహిళా గ్రూపు సిఏ ఒక ప్రత్యేక పరిస్థితుల్లో రాజీనామా చేసి 4 నెలలు గడుస్తున్న నేటి వరకు కూడా ఉద్యోగం భర్తీ చేయకపోవడం శోచనీయం. కాగా గత.కొన్ని రోజుల క్రితం నియామకానికి తేదీలను ప్రకటించి రద్దు చేయడంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇప్పటి వరకు ఎవరిని నియమించకపోవడం అధికారుల వైఫల్యంగా భావించడమే కాకుండా పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. పరీక్ష నిర్వహించి నేటి వరకు నియమించకపోవడం తో ఎవరి ప్రలోభాలకు తలొగ్గి ఎంపిక రద్దు చేయాల్సి వచ్చిందో సంబంధిత బాధ్యతగల అధికారులు వెంటనే తెలపాలి డిమాండ్ చేశారు. అధికారులు తమ సొంత లాభాలు కోసం అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం వారి యొక్క అడుగులకు మడుగులోత్తడానికే జాప్యం చేస్తున్నారన్నారు. సీఏ ఉద్యోగ నియామకంలో అర్హులైన వారిని వెంటనే నియమించాలని లేనియెడల మహిళల ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ ఉపాధ్యక్షులు నర్సింలు స్వామి దేవేందర్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు

# మస్జీద్ కు భూమి కొనుగోలుకు సర్పంచ్ ఆర్థిక సహాయం

**- నర్మాలలో మతసౌహార్దానికి నిదర్శనం**
**- ప్రత్యేక్క ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షుడు షేక్ షబ్బీర్**



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 7 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో మస్జీద్ అనుబంధ భూమి కొనుగోలు కోసం నర్మాల గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన అంజనేయులు రూ.20,000/- రూ ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం ఈ మొత్తాన్ని ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ మరియు కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామంలో మతసౌహార్దానికి ఇది మంచి ఉదాహరణగా నిలుస్తుందని స్థానికులు తెలిపారు. మస్జీద్ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని సర్పంచ్ పేర్కొన్నారు.ముస్లిం కమిటీ సభ్యులు సర్పంచ్ రాజబోయిన అర్చన ఆంజనేయులు. కు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.సహాయం అడిగిన వెంటనే ఆర్థిక సహాయం కోసం ముందుకు వచ్చిన నర్మాల సర్పంచ్ రాజబోయిన అర్చన అంజనేయులు కు ముస్లిం కమిటీ తరుపున షేక్ షబ్బీర్ ప్రత్యేక్క ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కళ్యాణ్ కుమార్,చంద్రయ్య, గ్రామస్తులు రత్నాకర్ , బాలనర్సు శ్రీనివాస్,ఏడబోయిన అనీల్,ముస్లిం కమిటీ ఉప అధ్యక్షులు ఆసిఫ్,కోశాధికారి సమీర్, సభ్యులు హెదుల్ హుస్సేన్,

# బీసీల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం వద్దు!సంక్షేమం పట్ల చిత్త శుద్ధి చూపాలి!లేకుంటే బీసీల పోరు బాట తప్పదు!

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 07 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జనగణనలో ఓబీసీ కులాలకు తీరని అన్యాయం!సెన్సెస్ లో ఓబీసీ కులాలకు మొండి చెయ్యి!జనగణనలో కులగణన ఎందుకు చేయరు!!26 నుండి రాష్ట్రంలో చేపట్టే జనగనణలో 34 వ కాలం చేర్చి బీసీ కుటుంబాలను లెక్కించాలి!బీసీల సంఖ్యను తేల్చాలి!! చట్ట సభల్లో బీసీ బిల్లు ఆమోధం తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలి! చట్టసభల్లో మహిళలకు కల్పించనున్న 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 16 న్నర శాతం సబ్ కోటా ఇవ్వాల్సిందే! ఈ నెల 16 నుండి జరిగే పార్లమెంట్లో బీసీ బిల్లులు ఆమోదించాలి!బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి!! పొలాస నరేందర్ ఇంచార్జ్ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం బీసీలు రాష్ట్ర జనాభాలో,దేశ జనాభాలో సగానికి పైగ ఉన్నప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు బీసీల సంక్షేమం పట్ల పూర్తిగా నిర్లక్షం వహిస్తున్నారని, బీసీల హక్కుల పట్ల,ఆత్మ గౌరవం పట్ల ఎంతమాత్రం చిత్త శుద్ధి కనబరచడం లేదని,బీసీల సమస్యల పరిష్కారంలో సానుకూలంగా స్పందించడం లేదని,వివక్ష చూపుతున్నారని పొలాస నరేందర్ ఇంచార్జ్ ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం మాట్లాడుతూ తన ఆవేదనను వ్యక్త పరిచారు.జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించి బీసీ సంఖ్యను తేల్చాలి! కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా డిజిటల్ విధానంతో 33 ప్రశ్నలతో కూడిన గెజిట్ ను విడుదల చేసిందని, ఈ నెల 26 న మన రాష్ట్రంలో జనగణన కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, జనగణనకు సంబంధించిన 33 ప్రశ్నలతో బీసీ కుటుంబాలను లెక్కింపుకు సంబంధించిన కాలం లేకపోవడం బాధాకరమని,కోర్టులు రిజర్వేషన్లు ఇవ్వాలంటే ముందు కులాల జనాభా డేటా ఉండాలని స్పష్టంగా చెబుతున్నందున, ఇప్పటికైన 34 వ కాలంను బీసీల కొరకు ఏర్పాటు చేసి బీసీ కుటుంబాలను సైతం లెక్కించాలనీ కేంద్రాన్ని పొలాస నరేందర్ కోరారు.చట్ట సభల్లో బీసీ బిల్లు ఆమోదం తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన జరపాలి!ఈ నెల 16 నుండి మళ్లీ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గాల పునర్విభజన మరియు మహిళా రిజర్వేషన్ బిల్లు గురించి అమలు చేయబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయని,నియోజకవర్గాల పునర్విభజనను బీసీ సాధికారిత సంఘం స్వాగతించు డేనని,పార్లమెంటులో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం కంటే ముందుగా ,చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోధించాలని నరేందర్ కేంద్రాన్ని కోరారు.మహిళలకు చట్ట సభల్లో కల్పించనున్న 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు 16 న్నర శాతం కేటాయించాలి!మహిళలకు అతి త్వరలో చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం కల్పించబోతున్నందుకు బీసీ సాధికారిత సంఘం పక్షాన హర్షం ప్రకటిస్తామని,కేంద్రం మహిళలకు చట్ట సభల్లో కల్పించనున్న 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటాగా 16 న్నర శాతం రిజర్వేషన్లు కేటాయించాలని,రాష్ట్ర, దేశ మహిళా జనాభాలో బీసీ మహిళలు 50 శాతానికి పైగ ఉన్నందున బీసీ సబ్ కోటా అమలు చేయాలని నరేందర్ కేంద్రాన్ని కోరారు.16 నుండి జరిగే పార్లమెంటు సమావేశాల్లో బీసీ బిల్లుల




ఆమోదం,కేంద్ర బీసీ మంత్రిత్వ శాఖకు ఆమోదం తెలుపాలి!రాష్ట్ర ప్రభుత్వం గత ఏడు మార్చి 17 న అసెంబ్లీలో స్థానిక ఎన్నికల్లో,విద్య,ఉపాధి, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బిల్ నెంబర్ 3 ,బిల్ నెంబర్ 4 లు పెండింగ్లో ఉన్నాయని,ఈ నెల 16 నుండి జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం తెలుపాలని,అలాగే దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల సంక్షేమం కోసం కేంద్ర స్థాయిలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీసీ నేత పొలాస నరేందర్ కోరారు.

# అధికారుల నిర్లక్ష్యంతో ఓట్ల గల్లంతు.

**- భాద్యత లేని బి.ఎల్.ఓ ల పై ఆధారపడుతున్న జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్.**
**- ఓటరు జాబితాలో బతికున్నవారి ఓట్ల తొలగింపు.. మరణించినవారి ఓట్లు యథాతథం.**
**- ఒక ఇంటిలోని ఓట్లు పలు డివిజన్ల ఓటరు జాబితాలో నమోదు కావడం సిగ్గుచేటు.**
**- సర్ తోనే దొంగ ఓట్లకు చెక్ పెట్టే అవకాశం.**
**- గడప గడపకు తిరిగి ఓట్లను సరిచేయాల్సిన బి.ఎల్.ఓ లు కార్పొరేటర్ సనుసన్నుల్లో పని చేయడం సిగ్గుచేటు.**
**- జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు.**

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.ఏప్రిల్ 07.

డివిజన్ల మ్యాపింగ్ పేరుతో అన్ని డివిజన్లలో చేపడుతున్న సర్వే లోపభూయిష్టంగా ఉందని, దానికి ప్రధాన కారణం సంబధిత అధికారుల నిర్లక్ష్యమేనని, దాని పర్యవసానమే డివిజన్లలో ఓట్ల గల్లంతు జరిగిందని జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి కరీంనగర్ లోని బూత్ లెవెల్ ఆఫీసర్స్ చేపట్టిన మ్యాపింగ్ సర్వే వద్ద ఘాటుగా



విమర్శించారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా డివిజన్లలో బూత్ లెవెల్ ఆఫీసర్ (బి.ఎల్.ఓ) లు పని చేస్తున్నట్టు కనిపించడం, కానీ బి.ఎల్.ఓ లు డివిజన్ లో గడప గడపకు తిరగకుండా స్థానిక కార్పొరేటర్ కనుసన్నుల్లో ఒకే స్థానంలో కూర్చుని ఓట్ల మ్యాపింగ్ చేస్తున్నట్టు తప్పుడు నివేదికలు తయారు చేయడంతోనే డివిజన్లలోని ఓట్లు గల్లంతు అవుతున్నాయని, ఈ ఓట్ల గల్లంతు విషయంలో మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల ముందు వందల సంఖ్యలో పిర్యాదులు వచ్చిన వాటిని పరిష్కరించకపోవడంతోనే నేడు భారీగా పోలింగ్ శాతం తగ్గిందని, దీనికి ప్రధాన కారణం బి.ఎల్.ఓ లు వారి పై ఆధారపడుతున్న జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లే భాద్యులని బేతి మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఓటరు జాబితాలో మరణించినవారి ఓట్లు యధాతథంగా ఉండడం, కానీ బ్రతికున్నవారి ఓట్లు తొలగించడం ఎంత పెద్ద నేరమో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ గమనించాలని పేర్కొంటూ, అలాగే డివిజన్ లో ఒక ఇంటిలో ఉన్న నాలుగు ఓట్లు నలుదిక్కుల నాలుగు ఇతర డివిజన్లలో బదిలీ కావడం, ఇతర గ్రామాలలోని ఓట్లు డివిజన్లలో దొంగ ఓట్లు నమోదు చేపించడం, డబుల్ ఓట్లు రావడం, అలాగే ఓటరు జాబితాలో పేరు ఒకటి, ఫోటో మరొకటి ఉండటం లాంటి ఎన్నో తప్పులు దొర్లాయని, ఈ తప్పులకు ప్రధాన కారకులుగా జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయ లోపంతో జరిగిందని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా ఆరోపణలు గుప్పించారు. అందుకే రాష్ట్రంలో ఆధార్ కార్డు ఓటరు కార్డుతో లింక్ పెట్టే స్పెషల్ఇంటెన్సివ్ రివిజన్ “సర్” నిబంధన కఠినతరం చేయాలని, అప్పుడే దొంగ ఓట్లకు, డబుల్ ఓట్లకు చెక్ పడే అవకాశం ఉంటుందని, లేనిపక్షంలో తెలంగాణలో సర్ నిబంధనను అమలు చేసే విధంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని జనసేన పార్టీ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తెలిపారు.

# రోడ్డు భద్రత సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- వీరన్నపేటలో కనువిప్పు సారథుల అవగాహన కళా ప్రదర్శన.**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధి వీరన్నపేట గ్రామంలో కనువిప్పు సారధి కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ శైలజ శివశంకర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు యువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు,తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలు మూఢనమ్మకాలను వీడాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏదైనా



సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిరణ్ కుమార్ సిద్దిపేట పోలీస్ కనువిప్పు బృందం,బాలు,రాజు,తిరుమల సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనుకయ్య,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు,తండ బిక్షపతి,తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.

# హరీష్ రావు సహా నేతల అరెస్ట్‌పై ఆగ్రహం

**- వెంటనే విడుదల చేయాలి కంచర్ల రవి గౌడ్ డిమాండ్**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 07 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




రైతులను పరామర్శించడానికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.రైతుల సమస్యలను తెలుసుకోవడానికి వెళ్తున్న నాయకులను అడ్డుకోవడం దారుణమని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ఇదేనా ఇందిరమ్మ పాలన? ఇదేనా ప్రజా పాలన? అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతుల కష్టాలను వినడానికి వెళ్లే నాయకులను అడ్డుకోవడం ప్రభుత్వం రైతుల సమస్యలపై ఎంత నిర్లక్ష్యంగా ఉందో స్పష్టంగా చూపుతోందన్నారు.ప్రజల తరపున మాట్లాడే నాయకులను అరెస్టులతో భయపెట్టాలని ప్రయత్నించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన మండిపడ్డారు. వెంటనే హరీష్ రావు తో పాటు అరెస్టు చేసిన ఇతర నేతలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ శ్రీనివాస్ శేఖర్ నవీన్ వంశీ ఎండి జుమీర్ రాజు నరేష్ పాల్గొన్నారు.

# మూల్యాంకన కేంద్రం ఎదుట మెరుపు ధర్నా

– ఎస్ఎస్సి స్పాట్ మూల్యాంకన భత్యాలు, ఇతర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి.
– "టీటీ జేఏసీ, యూఎస్పిసి, జాక్టో ఉపాధ్యాయ సంఘాలు
రాజన్న సిరిసిల్ల జిల్లా
– టీటీ జేఏసీ, యూఎస్పిసి, జాక్టో ఆధ్వర్యంలో ఉన్న 60 ఉపాధ్యాయ సంఘాల తరపున ఈరోజు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో
– రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ సి స్పాట్ సెంటర్ (నిర్మల పాఠశాల నాంపల్లి లో) నిరసన కార్యక్రమం మరియు ధర్నా నిర్వహించడం జరిగింది.
– ఈ సందర్భంగా జిల్లాలోని సంఘాల ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ...






మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 07రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
2025 మార్చి లో నిర్వహించిన ౦౦౩ స్పాట్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లింపులు జరపాలన్నారు. అక్టోబర్ 2024 లో నిర్వహించిన కుల గణన రెమ్యూనరేషన్ చెల్లింపులు జరపాలన్నారు 7 సం రాలు నుండి ఎాజ స్పాట్ రెమ్యూనరేషన్ పెంచలేదని ఇంటర్ ఈ 7 సం రాలలో 2 సార్లు పెంచడం జరిగిందని కనీసం 50 % రెట్లు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ సం రం నిర్వహిస్తున్న ఎాజ స్పాట్ రెమ్యూనరేషన్ వెంటనే చెల్లింపులు జరపాలన్నారు పై అంశాలను నివేదిస్తూ బోజన విరామ సమయంలో నిరసనలు తెలుపుతూ ఎాజ క్యాంప్ అధికారి కి ( 3 ) మూడు జేఏసి ల ఆధ్వర్యంలో ప్రాతినిధ్య పత్రం అందించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అద్యక్ష ప్రధాన కార్యదర్శి లు ఎడ్ల కిషన్, బోయనగారి నారాయణ,గుండమనేని మహేందర్ రావు,జంగిటి రాజు,అవురం సుధాకర్ రెడ్డి, వంగ తిరుపతి, వికృతి అంజయ్య, రేవోజు సదానందం, మొగిలి లక్ష్మణ్, మరియు మండల,జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# విధుల్లోకి తీసుకోవాలని శానిటేషన్ కార్మికుల ఆవేదన

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 7 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో సరోజినీ కాంట్రాక్ట్ బేసిక్ కింద 12 మంది కార్మికులను గత నాలుగు సంవత్సరాల క్రితం పనిలోకి తీసుకొని వారిని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆరుగురిని శానిటేషన్ కార్మికులను విధుల నుండి తొలగించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా తీసివేశారు. అని సరోజినీ కాంట్రాక్ట్ అడగక గవర్నమెంట్ ఆరుగురిని తీసుకోవాలని తెలిపారు. అందుకే ఆరుగురిని విధుల నుండి తొలగించామని తెలిపారు. వారు వెంటనే జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు మాకు హాస్పిటల్లో పని కల్పించాలని ఆసుపత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత మండల వైద్యాధికారి సృజన్ కుమార్ ను వివరణ కోరగా



శానిటేషన్ సిబ్బంది తో మాకు ఎలాంటి సంబంధం లేదని సరోజిని కాంట్రాక్టర్ కు సంబంధించిందని తెలిపారు గతంలో 30 పడకల ఆసుపత్రికి శానిటేషన్ కింద పన్నెండు మందిని వీధుల్లోకి తీసుకోగా అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పుడు అన్లైన్లో 15 పడకల ఆసుపత్రిగా ఉండడంతో 30 పడకల ఆసుపత్రి రద్దు కావడంతో ఆరుగురిని తీసుకోవాలని కాంట్రాక్టర్ కు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా ఆరుగురిని వీధుల్లోకి రావాలని తెలుపగా మిగతా ఆరుగురిని విధుల్లో తీసేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి సరోజిని కాంట్రాక్ట్ కింద 12 మందిని శానిటేషన్ కింద విధుల్లోకి తీసుకొని గంభీరావుపేట వాస్తవ్యులుగా ముగ్గురిని తీసుకోగా 9 మంది చుట్టుపక్క గ్రామాల నుండి విధుల్లో కాంట్రాక్టర్ తీసుకున్నాడని. గ్రామానికి సంబంధించిన ఆ ముగ్గురు వ్యక్తులను తీసేయడానికి ఏమిటని కాంట్రాక్టర్ను కార్మికులు నిలదీశారు అలాగే గత పది నెలల వేతనాలు ఇవ్వలేదని అన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ మాకు విధుల్లోకి తీసుకొని పది నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో సంబంధిత కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు

# ఎరువుల కోసం ఎండలో మాడిపోతున్న రైతన్నల అవస్థలు చూడలేక కన్నీరై రాలిన నా అక్షరం.

త్రివిక్రమశర్మ సిద్దిపేట.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
అతను మట్టిని మాణిక్యంలా మార్చే మాంత్రికుడు మట్టి లో మాణిక్యాలను వెలికి తీసే మయ బ్రహ్మ అతని ఒళ్లంతా మట్టి వాసనా పరిమళాలె అతని చేతినిండా మట్టిలో బంగారం పండించే కళా కౌశలాలే... ఊహ తెలిసింది మొదలు పచ్చని పంట పోలాలే తన ప్రపంచం..అనాదిగా వస్తున్న. వారసత్వ సంపద భావితరాలకు అందించే అపర విశ్వామిత్రులు వారు..ప్రకృతి చేసే



గాయాలను భరిస్తూ.... పుట్టెడు గింజల కోసం తన సర్వస్వాన్ని భూమికి ఫణంగా పెట్టిన హాళిక వైతాళికుడు. అయినా తన ప్రపంచంలో ఎప్పుడూ ఒంటరివాడే... నడక నేర్చిన నాటి నుండి నాగలి పట్టినా... నారు పోసిన నాటి నుండి భూమిని నమ్మినా తన ప్రయాణంలో ఎప్పుడూ ఒంటరే.. అప్పు సొప్పు చేసి దుక్కి దున్ని.. ప్రజలకు పట్టెడన్నం పెట్టాలనే తన సంకల్పానికి అడుగడుగునా ఆటంకాలే అవరోధాల ముల్లకంచెలే చాలీచాలని విత్తనాల కోసం ఎదురుచూసి .... అదునుకు అందని ఎరువుల కోసం మండుటెండలో మాడిపోయి... తిండి తిప్పలు మానేసి గొడ్డు గోదా వదిలేసి...ప్రభుత్వపు లారీలు మోసుకొచ్చే ఎరువుల బస్తాల కోసం కుస్తీ పడుతూ..... ఎరువుల యుద్ధంలో నేల రాలిన తన పుత్రుని రక్తపు బొట్టును చూసి....... తల్లడిల్లింది ఆ మాతృ ప్రేమ తన పవిత్ర పరిశ్వంగాన్ని చాచి తన ఒడిలో సేద తీరమని ఆహ్వానిస్తుంది..తన పవిత్ర గర్భంలో దాచిన అతని శ్రమకు గెలుపు కిరీటాలు తొడుగు తానని ప్రతిన. బూనింది అవును అతను ఎన్ని యుద్ధాలు చేసినా.. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్న.. తన గెలుపు చరిత్ర ఎప్పుడూ ఆ పుడమి తల్లి పవిత్ర గర్భంలోనే కదా..

# తెలంగాణలో గడ్డిమందుపై నిషేధం జీవో 24 విడుదల

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 07 ప్రతినిధి
తెలంగాణలో గడ్డిమందుపై నిషేధం.. జీవో 24 విడుదల తెలంగాణలో పారాక్వాట్ గడ్డిమందుపై నిషేధం విధించారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో 24 విడుదల చేసి, ఈ మందు తయారీ, నిల్వ, పంపిణీ, అమ్మకాలను చట్ట విరుద్ధంగా ప్రకటించింది. రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. సదరు మందు తక్కువ మోతాదులో ఉపయోగించినా శరీర అవయవాలకు హాని కలిగిస్తుందని, కూరగాయల విషపూరితంగా మారుతాయని, వాతావరణంపై కూడా ప్రభావం ఉంటుందని వ్యవసాయ శాఖ గుర్తించింది. దీంతో ప్రభుత్వం ఈ గడ్డిమందుపై నిషేధం విధించింది.




# మెగా జాబ్ మేళా

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 7 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో
కెరీర్ గైడ్ అండ్ సెల్ ఆధ్వర్యంలో కళాశాలలో మెగా జాబ్ మేళా 09-04-2026 గురువారం ఉదయం 10గంటల నుండి నిర్వహించబడుతుందని తమకు ఉన్నటువంటి సర్టిఫికెట్లతోని హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల కెరీర్ గైడ్ అండ్ సెల్ కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ 9491598584 ను సంప్రదించాలని కోరారు ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు ఆధార్ కార్డు, 3 ఫొటోస్,2 సెట్స్ జిరాక్స్ సర్టిఫికెట్స్ ను తీసుకొని రాగలరు



# మొక్కలు నాటిన కార్పొరేటర్ హేమ శ్యామల.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి బ్రిటన్ లో గ్లోబల్ గ్రీన్ ఐకాన్ అవార్డు వచ్చిన సందర్భంగా మరియు మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా సీతాఫల్ మండి లోని మోడల్ స్కూల్ లో చిన్నారి పిల్లలతో కలిసి మొక్కలు నాటిన స్థానిక కార్పొరేటర్ హేమ శ్యామల. హేమ మాట్లాడుతూ సంతోష్ కుమార్ కి అవార్డు రావడం చాలా ఆనందకరం అన్నారు. గత ఎనిమిది ఏండ్లుగా సంతోష్ కుమార్ ప్రతీ ఒక్కరిని ఏకం చేసి కోట్లాది మొక్కలు నాటి గ్రీన్ తెలంగాణ గా తీర్చి దిద్దడంలో తన వంతు పాత్ర పోషించారు. ఆయనను స్ఫూర్తి గా తీసుకొని ప్రతీ ఒక్కరూ మూడు మొక్కలు నాటలని కోరడం జరిగింది. పిల్లలకు చిన్న నాటి నుండి మొక్కలు వాటి సంరక్షణ గురించి తెలియచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఫిల్మ్ చాంబర్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ గౌడ్ ని కలిసిన అర్జున్ పట్ల సర్పంచ్.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
హైదరాబాద్ లో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చేర్మెన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ ని మర్యాద పూర్వకశీగా అర్జున్ పట్ల సర్పంచ్ లింగంపల్లి చంద్రశేఖర్ కలిసినారు. రామకృష్ణ గౌడ్ మాట్లాడుతు మా అత్తగారు గ్రామం నుండి సర్పంచ్ గా గెలుపొందినశీదుకు చాలా సంతోషం వ్యక్తశీ చేశారు. గ్రామని మంచి అభివృద్ధి చేయాలి మంచి పేరు తెచ్చుకోవాలి నా సాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని తెలియజేశారు. మరియు ఇటీవల నువ్వు తీసిన వనజీరామయ్య షార్ట్ ఫిలిమ్ గద్దర్ అవార్డు రావడం చాలా సంతోషమని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొమురవెల్లి మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి . గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైతి శ్రీశైలం. రచయత గణపురం యాదయ్య. ఎండి. జమ్మిల్ పాల్గొన్నారు



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎక్స్రే కార్యక్రమం



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 7 గంభీరావుపేట మండల రిపోర్టర్
ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం హైరిస్క్ గ్రామాలలో ఎక్స్రే కార్యక్రమం జిల్లా కలెక్టర్ అగర్వాల్ మరియు జిల్లా వైద్యాధికారిని డాక్టర్ రజిత ఆదేశానుసారం, డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో ఎక్స్రే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజు 95 మంది హైరిస్క్ వాళ్లకి ఎక్స్రే తీయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గంభీరావుపేట సర్పంచ్ మల్లు గారి పద్మ మరియు ఉపసర్పంచ్ మరియు రమేష్, టీబి సూపర్వైసర్స్ మహిపాల్, గంగాధర్, టెక్నీషియన్ బాలు, మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు

**లింగన్నపేటలో ఆరోగ్య దినోత్సవం..**

గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినయ్ సి. హెచ్. ఓ రమేష్ ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారుద

# చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ కు సన్మానం.

– చేర్యాల గౌడ సంఘం.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
చేర్యాల గౌడ సంఘం ఆధ్వర్యంలో కుల దేవత అయిన రేణుక ఎల్లమ్మ గుడి వద్ద మున్సిపల్ ఎలక్షన్లో ఏడో వాడు నుండి భారీ మెజారిటీతో గెలిచిన పోతుగంటి ప్రసాద్ గౌడ్ ని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించి కేక్ కటింగ్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ గౌడ సంఘం సభ్యులు పచ్చిమట్ల సత్యనారాయణ కూరల యాదగిరి గుడాల ఐలయ్య అంబాల నాగేశ్వర్ పచ్చిమట్ల వెంకటయ్య బొమ్మ కంటి మల్లేశం రంగు శంకర్ పచ్చిమట్ల సతీష్ చెక్కిళ్ల కనకయ్య గౌడ్ బొంగుని భాస్కర్ రాములు పచ్చిమట్ల పరశురాములు కోటిగంటి యాదగిరి గూడాల శ్రీనివాస్ పచ్చిమట్ల బాచి బుడిగ సత్యనారాయణ బుడిగ శ్రీనివాస్ బండి రాజు నాగపురి శ్రీనివాస్ అంబాల శ్రీనివాస్ సాగర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ హోమియోపతి దినోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ -07 ఏప్రిల్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 వ తేదీన నిర్వహించబోయే కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఆవిష్కరించారు.
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ నెల 10 వ తేదీన ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు యోగా అవగాహన శిబిరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని,
అనంతరం అంబేద్కర్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9.30 నుండి ఆయుష్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆయుష్ విభాగం జిల్లా ఇంచార్జి మెడికల్ ఆఫీసర్ డా. శశిప్రభ, మెడికల్ ఆఫీసర్ డా.కృష్ణవేణి, యోగా ట్రైనర్లు శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ సేకరించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు ఐడీఓసీలో శిక్షణ






మేకార్తి దినపత్రిక ,ఏప్రిల్ -07 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుపై ఏపీఎంలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, బుక్ కీపర్లకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ ఇవ్వగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం క్వింటాలుకు రూ. 2,389, కామన్ రకానికి క్వింటాలుకు రూ. 2,369 గా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ఈ సీజన్లో దాదాపు 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రానుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని వివరించారు. ఐకేపీ ఆద్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేయనున్న 136 కొనుగోలు కేంద్రాల్లో టెంట్లు వేయించాలని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. తూకం వేసే యంత్రాలు, తేమ శాతం చూపే యంత్రాలు, టార్ఫాలిన్లు, గన్ని బ్యాగ్స్ సరిపడా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు ఇతర వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఏఈఓ ధృవీకరించిన తరువాత కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల వద్ద రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, పౌర సరఫరాల శాఖ డీఎం నర్సింహారెడ్డి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఏపీఎంలు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి మరియు నీల సంఘం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ ఎం సుధాకర్ రెడ్డి

- ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రాంరెడ్డి తాటిపల్లి సర్పంచ్ రాములు



మేకార్తి దినపత్రిక

ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం తాటిపల్లి మరియు మేలు సంఘం గ్రామంలో మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని తాటిపల్లి మరియు మేళసంఘం గ్రామం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ రాంరెడ్డి, తాటిపల్లి సర్పంచ్ రాములు, మేళసంఘం సర్పంచ్ సంగన్న, మాజీ సర్పంచ్ అంజి రెడ్డి, ఉప సర్పంచ్ ఆనంద్ అండ్ మారుతి, సీనియర్ నాయకులు రాజు దొర, రసూల్ పటేల్, ప్రతిప్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 16 మందికి రూ.1,63,000/- జరిమానా

- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఒకరికి రూ. 5,000/- జరిమానా

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 07 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 16 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా తేదీ. 07-ఏప్రిల్ - 2026 రోజున సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 16 మంది వ్యక్తులకి రూ. 1,63,000/- జరిమాన విధించినారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒకరికి రూ. 5,000/- జరిమాన విధించినారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల



జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బీటీ రణదీవే జీవితం కార్మికులకు ఆదర్శం : మురహరి

మేకార్తి దినపత్రిక




దమ్మపేట సిఐటియు అఖిలభారత వ్యవస్థాపక అధ్యక్షులు కార్మిక వర్గ ముద్దుబిడ్డ కామ్రేడ్ బిటి రణదీవే కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి అనేక విజయాలు సాధించి పెట్టినారు అని సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు అన్నారు. బి టి ఆర్ వర్ధంతి సభ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు జరిగింది. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ బీటీ రణధీవే కార్మిక సంఘాలను ఐక్యం చేసి దేశంలో అనేక సంఘాలు స్థాపించారని వాటి నాయకత్వం వహించి ఆందోళన పోరాట నిర్వహించారని స్వాతంత్రం రాకముందు మొట్టమొదటి రైల్వే కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మెను నిర్వహించారని,జూట్ మిల్లు కార్మికుల హక్కుల కోసం పోరాడు చేశారని ఆయన జీవితం నేటి కార్మిక వర్గానికి ఆదర్శం కావాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో సి ఐ టి యు నాయుకులు రామకృష్ణ,రాఘవయ్య నరసింహారావు, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

మేకార్తి దినపత్రిక

100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల



వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్బంగా ఎస్పీ పరిశీలించారు. పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సీఐ నాగబాబు,ఎస్సై శ్రావణ్,సిబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ బాలికను వేధిస్తున్న పాత నేరస్థుడి అరెస్ట్:

- సిద్దిపేట టూ టౌన్ పోలీసుల చర్య.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 07
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ

ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధిస్తూ, సాక్షులను బెదిరింపులకు గురిచేస్తున్న బర్మా వెంకటేష్ అనే వ్యక్తిని సిద్దిపేట టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

**కేసు వివరాలు:**

సిద్దిపేటలోని హనుమాన్ నగర్కు చెందిన బర్మా వెంకటేష్ (తండ్రి: పర్వతాలు), గతంలో ఒక మైనర్ బాలికతో ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకున్నాడు. ప్రేమ పేరుతో ఆమెను వేధించడంతో, అప్పట్లో బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదై వెంకటేష్ జైలుకు కూడా వెళ్ళొచ్చాడు. జైలు నుండి విడుదలైన తర్వాత కూడా నిందితుడి ప్రవర్తనలో మార్పు రాలేదు. సదరు బాలిక ఫోటోలను మార్ఫింగ్ చేసి, ఇన్స్టాగ్రామ్ వేదికగా ఆమె స్నేహితులకు పంపడం ప్రారంభించాడు. అంతేకాకుండా, గతంలో తనపై నమోదైన కేసులోని సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ బి. ఉపేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు బర్మా వెంకటేష్ను అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

సోషల్ మీడియా వేదికగా మహిళలను, ముఖ్యంగా మైనర్లను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఉపేందర్ హెచ్చరించారు.

# హన్మకొండ లో అత్యాధునిక ఈవీఎం / వి వి పి ఏ టి వేర్హౌస్ ప్రారంభం పాల్గొన్న ఇనగాల

మేకార్తి దినపత్రిక

ప్రజాస్వామ్య పటిష్టతకు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణే కీలకం - ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యం సోమవారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని రెడ్ క్రాస్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన నూతన ఈవీఎం /వి వి పి ఏ టి వేర్హౌస్ను హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఎలెక్షన్ సీఈఓ డ ఈఓ సెక్రెటరీ సి. సుదర్శన్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాహత్ బాజ్ పేయి మరియు జిల్లా యంత్రాంగంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన ఈవీఎం మరియు వి వి పి ఏ టి యంత్రాలను సురక్షితంగా భద్రపరిచేందుకు ఈ అత్యాధునిక వేర్హౌస్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఓటర్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా స్థాయిలోనే అన్ని యంత్రాలను ఒకే చోట, కట్టుదిట్టమైన భద్రతతో నిల్వ ఉంచడం వల్ల ఎన్నికల సమయంలో రవాణా మరియు తనిఖీ ప్రక్రియలు సులభతరం అవుతాయని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంత పవిత్రమైనదో, ఆ ఓటును నమోదు చేసే యంత్రాల భద్రత కూడా అంతే ముఖ్యమని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. వరంగల్ మరియు హనుమకొండ నగరాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు, పరిపాలనా సౌలభ్యం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా



ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మన్నాన్పల్లి గ్రామంలో నూతన సిసి రోడ్ల నిర్మాణ కార్యక్రమం ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ ఏం సుధాకర్ రెడ్డి

**ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామిరెడ్డి మాజీ సర్పంచ్ అంజిరెడ్డి పాల్గొన్నారు**

మేకార్తి దినపత్రిక



ఆందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలం మన్నాన్పల్లి గ్రామంలో మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని మన్నాన్పల్లి గ్రామం లో నూతనసీ సీ రోడ్ నిర్మాణ కార్యక్రమం లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అంజి రెడ్డి, ఉప సర్పంచ్ ఆనంద్ అండ్ మారుతి, సీనియర్ నాయకులు రాజు దొర, రసూల్ పటేల్, ప్రతిప్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యాదగిరిగుట్టలో ముదిరాజ్ అన్నదాన సత్రానికి 1,00,116 విరాళం

**– భాషవోయిన విజయలక్ష్మి, కొండల్ ముదిరాజ్**



మేకార్తి దినపత్రిక

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య అన్నదాన సత్రం (ముదిరాజ్ సత్రం) నిర్మాణానికి శాశ్వత సభ్యత్వం కొరకు జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ వాస్తవ్యులు భాషవోయిన విజయలక్ష్మి, కొండల్ ముదిరాజ్ దంపతులు 1,00,116 రూపాయలు దేవస్థానం వారికి విరాళం అందించారు. అనంతరం కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ జవహర్ నగర్ ప్రజలందరికీ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఎల్ ఫ్ ఎల్,హెచ్ ఎం లను సూపర్వైజర్ గా నియమించాలి పత్తి నర్సింహారెడ్డి

మేకార్తి దినపత్రిక



చెన్నారావుపేట:జనాభా సేకరణ లో భాగంగా ఏప్రిల్ మూడవ వారం లో ఎన్యుమరేటర్లకు సూపర్వైజర్లకు మండలాల వారీగా శిక్షణ అందించనున్నారు. జనగణన 2027 ప్రక్రియలో మే 11నుంచి తొలిదశ ప్రారంభం కానుంది.జూన్ 9వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు సూపర్వైజర్స్ క్షేత్రస్థాయిలో సర్వేచేయనున్నారు గ్రామపంచాయతీలు, పట్టణాలు నగరాలు మునిసిపాలిటీల్లో జనగణన సర్వే జరగనుంది. వీటి పరిధిలోని గృహాలను గుర్తించేందుకు క్షేత్రస్థాయి సర్వేలో పాల్గొనే ముఖ్యమైన ఎన్యుమరేటర్లు,సూపర్వైజర్ల నియామకం చేస్తున్నారు ప్రతీ 800 జనాభాకు ఒక ఎన్యుమరేటర్ అవసరమని భావిస్తున్నారు. ప్రతీ ఆరుగురు ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించనున్నారు.ఇందులో భాగంగా ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లను ఎన్యుమరేటర్లకు బదులుగా సూపర్వైజర్లుగా నియమించాలి అని ప్రాథమిక పాఠశాల పాపయ్యపేట ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ పత్తి నరసింహారెడ్డి చెన్నారావు పేట తహసిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించడమైనది.

# సురక్షిత భీమ యోజన జీవన జ్యోతి బీమా పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి

మేకార్తి దినపత్రిక,
రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రధానమంత్రి సురక్షిత భీమా యోజన పథకం ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకాలు బ్యాంకు ఖాతా ద్వారా అమలవుతున్న స్కీములు 18 నుండి 70 సంవత్సరాలు ఉన్న ప్రజలందరూ ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలి చేనేత జౌళిశాఖ కోఆర్డినేటర్ వేముల మార్కండేయులు పిలుపు.....



# దళితులంతా సంఘటితం కావాలి

**– బిజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులు**
**– కేసిర్ పాలనను తలపిస్తున్న కాంగ్రెస్ పరిపాలన**
**– నిధుల కేటాయింపులో చిన్నచూపు**
**– ఏజెన్సీ ప్రాంతాల్లో అనాదిగా అన్యాయం**
**– ఏప్రిల్ 17,18న జరిగే డిహెచ్పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయండి**
**– మారుపాక అనీల్, ఎస్కే సాబీర్ పాషా, నలిగటి**

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం : తరాలుగా అణిచివేత, అంటరానితనం, వివక్షత, పోపిడీకి గురవుతున్న దళితులంతా సంఘటితమైన నాడే సమస్యలను అదిగమించే అవకాశం ఉంటుందని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనీల్ అన్నారు. సోమవారం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ డిహెచ్పీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం పేరాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేన అనీల్ మాట్లాడుతూ అంటరాని తనం అనే అమానవీయ దురాచారానికి దళితులు తరతరాలుగా బలైపోతున్నారని, సామాజిక, రాజకీయ, ఆర్ధిక అసమానతలను ఎదుర్కొంటున్నారని, దీనిని తప్పికొట్టేందుకు దళితులంతా ఏకం కావాలన్నారు. 76 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులు అణిచివేతకు గరువుతున్నారు. దేశంలోని నరేంద్రమోడి పాలనలో దళితులపై దాడులు 400 రెట్లు పెరిగాయని, ఉత్తర భారతంలో దళితులపై జరుగుతున్న అగాయిత్యాలు వర్ణించతరం కాదన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, కూల నిర్మూలన కాగితాలకే పరిమితమైందన్నారు. డా.బి. ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు పాలకుల విధానాల వల్ల అపహాస్యం పాలవుతున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పాలకులు పాతరవేస్తూ ప్రైవేటీ కరణవైపు మొగ్గు చూపుతున్నారని, తద్వారా దళితులు ఉపాధి అవకాశాల్లో వెనుక్కు నెట్టబదుతున్నారని చెప్పారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల రిజర్వేషన్ సౌకర్యం ఉద్యోగ అవకాశాలు పొందే దళితులకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో పాలన సాగిస్తున్న బిజేపి ప్రభుత్వం దేశంలో రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి కనీసం రెండు వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేదన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల అభివృద్ధికి చట్టబద్దంగా కేటాయిచాల్సిన 20శాతం నిధులను ఏనాడూ కేటాయించలేదని, అరకొర కేటాయింపులు కూడా దళిత వర్గాల సంక్షేమానికి వినియోగించకుండా పాలకులు దారిమళ్లిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీల అభివృద్ధి కోసం కేటాయించాల్సిన నిధుల్లో గణనీయమైన తగ్గింపు, కోతలు విధింపుతో వివక్షత కొనసాగుతోందన్నారు. 2017–18లో ఎస్సీ సబ్ ప్లాన్ రద్దు చేయడం ద్వారా బిజేపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. దేశంలో 58 శాతం మంది దళితులు భూమిలేని వారు ఉన్నారని, దళితులు సాగు చేసుకుంటున్న భూముల్లో 50 శాతానికి పైగా నీటి సదుపాయం లేదని, దళిత జనాభాలో 65 శాతం ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో తరాలుగా జీవనం సాగిస్తున్న దళితులు అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో కూడా



తీరని అన్యాయం జరుగుతుందన్నారు. గిరిజనులతో పాటు జీవనం సాగుతున్న దళితుల పోడు భూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, నిధులు, నీళ్లు, నియామకాల పేరుతో అధికారంలోనికి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం ధరణి పేరుతో దళితులు భూములను లాక్కుందని, ఊరి చివరిన సాగుచేసుకునే దళితుల భూములను స్మశాన వాటికలు, పార్కులు, వనాల పేరుతో లాక్కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారం చేపట్టిన వెంటనే భూమిలేని నిరుపేద దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మాట తప్పారని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కాంగ్రెస్ పాలన ఉందని, ఎన్నికల హామీలో భాగంగా దళితులకు చెవళ్ల డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నిలుపుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో దళితుల ఆర్థిక, రాజకీయ సమాజిక హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత నిర్మూలన కొరకు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు, పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని, ఇందు కోసం ఈ నెల 17,18 తేదీల్లో వరంగల్ వేదికగా జరిగే డిహెచ్పిఎస్ రాష్ట్ర 2వ మహాసభలను జయప్రథం చేయాలన్నారు. అనంతరం మేయర్ మూడ్ గణేష్తో పాటు దళిత సామాజిక వర్గానికి చెందిన నూతన కార్పోరేటర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కె రత్నకుమారి, మోహన్ రావు, పోలమూరి ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్....

మేకార్తి దినపత్రిక

12 రోజులుగా సారపాక గ్రామంలో ఐటిసి కర్మాగారంలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు 13వ వేతనం ఒప్పందంలో పెండింగ్ అంశాలు పైన, జరుగునున్న 14వ వేతన ఒప్పందంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతన ఒప్పందం అన్ని యూనియన్లు కలిసి జేఏసీ గా ఏర్పడిన నేపథ్యంలో గుర్తింపు సంఘం తో సంబంధం లేకుండా జేఏ సీతోనే అగ్రిమెంటు చేయాలని డిమాండ్ తో గేటు ముందు ఐటీసీ కర్మాగారంలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు, జేసీ నేతలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నేపథ్యంలో వారి న్యాయమైన కోరికలు తీర్చాలని వారికి మద్దతును తెలియజేసిన సారపాక సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరాం నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులు ఎంతో కష్టపడితేనే కర్మాగారం అంచలంచలుగా అభివృద్ధి



చెందిందని అభివృద్ధికి మూలం కాంటాక్ట్ కార్మికులేనని వారి న్యాయమైన కోరికలు తీర్చడంలో ఐటిసి యాజమాన్యం చొరవ చూపించాలని ఎప్పటికే యాజమాన్యం కి పలుమార్లు నివేదికలు చేసిన వారు ఇప్పటివరకు స్పందించకపోవడం సమంజసం కాదని అన్నారు. కాంటాక్ట్ కార్మికులు చేస్తున్న దీక్షలు న్యాయమైనవని అని వారికోసం ఏం చేయడానికైనా ఎంతవరకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాంటాక్ట్ కార్మిక నేతలు పలుమార్లు నివేదనలు సమర్పించడం జరిగిందని, ఇప్పటివరకు కూడా తమతో చర్చించటానికి వారు సుముకుత చూపించలేదని రాబోయే రోజుల్లో ఇలాగే కొనసాగితే ఆమరణ నిరాహార దీక్షలు చేయటానికి అవసరమైతే సమయపాటి పట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు జేసీ నేతలు తెలియజేస్తున్నారు. ఎన్ని సంవత్సరాలుగా ప్రతి వేతన ఒప్పందంలో వారికి అన్యాయం జరుగుతుందని ఇక అలా జరగడానికి లేదని ఈసారి జెఏసి నేతలతోనే వారి అగ్రిమెంట్ చేయాలని వారు డిమాండ్ చేస్తూ ఉన్నారు. దాంతోపాటు గతంలో 13వ వేతనం ఒప్పందంలో పెండింగ్ అంశాలు వెంటనే అమలు చేయాలని న్యాయమైన కోరికలు తీర్చాలని కార్మికులు కోరుతున్నారు.

# జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొమ్మినేని సతీష్

మేకార్తి దినపత్రిక

మహబూబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా డోర్నకల్ నియోజకవర్గ పరిధిలోని దంతాలపల్లి మండలం, దాట్ల గ్రామానికి చెందిన కొమ్మినేని సతీష్ రెండోవసరి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.. కొమ్మినేని సతీష్ 2019 నుంచి 24 వరకు కాంగ్రెస్ పార్టీ నుండి దాట్ల గ్రామ ఎంపీటీసీగా పనిచేశారు. ఈ క్రమంలో 2021 జూలై నుండి 2023 వరకు యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీగా, 2023 నుండి 2026 మార్చి 31 వరకు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఈ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తరఫున కొమ్మినేని సతీష్ నాటి అధికార టీఆర్ఎస్ పార్టీ ఆగడాలను,వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ తన గొంతుకని వినిపించడం జరిగింది. పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో మండల,జిల్లా, రాష్ట్రస్థాయిలో పాల్గొని విజయవంతం అయ్యేందుకు తనవంతు కృషి చేసారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి నియామకం చేసిన జిల్లా కమిటీలో కొమ్మినేని సతీష్ పార్టీ కోసం చేసిన కృషిని దృష్టిలో పెట్టుకొని అవకాశం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవ సారి నాకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



గారికి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమా మురళి నాయక్ గారికి, ఎంపీ బలరాం నాయక్ గారికి, సీనియర్ రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి గారికి, నాకు సహకరించిన గ్రామ, మండల, జిల్లా నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నావంతు కృషి చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారు రెండవసారి గెలిచేందుకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 46 వ దినోత్సవం

**– ఆర్మూర్ బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు**





మేకార్తి దినపత్రిక

భారతీయ జనతా పార్టీ 46 వ దినోత్సవం ఆర్మూర్ బిజెపి పట్టణ ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి పోల్కం వేణు మాట్లాడినారు బిజెపి పట్టణ అధ్యక్షులు మందుల బాలు. 32 వార్డు కౌన్సిలర్ పాన్ శ్రీనివాస్, జాకీర్, నవీన్, బీజేవైఎం నాయకులు వివిధ మూర్చల నాయకులు బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com